రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను



అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక





క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476



మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 180 | సోమవారం | 01-03- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8

MALKAJGIRI | Volume: 3 | Issue: 180 | Munday | 01-03- 2026 | Price: ₹3/- | Pages: 8




## కన్నవారిని నిర్లక్ష్యం చేస్తే

# జీతంలో కోత

**కన్నవారిని నిర్లక్ష్యం చేస్తే జీతంలో కోత**

**పేరెంటల్ సపోర్ట్ బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం**

**తల్లిదండ్రుల సంరక్షణ మరిస్తే ఉద్యోగుల వేతనంలో 15శాతం కోత**

**నేరుగా వారి తల్లిదండ్రుల అకౌంట్‌లో డబ్బులు జమ**

**ప్రైవేట్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు కూడా చట్టం వర్తింపు**

హైదరాబాద్, మార్చి29 (క్విక్ టుడే న్యూస్): వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల జీతంలో 15 శాతం వరకు కోత విధించేందుకు ఉద్దేశించిన కీలక బిల్లును ఆదివారం శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా ఈ చట్టం వర్తించనుంది. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, వయోవృద్ధుల శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ సభలో "తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్

మిగతా 2లో



## మైదానాల్లో రాణిస్తే

# మంచి భవిష్యత్తు

**విద్యార్థి దశ నుంచే క్రీడలు, సాంస్కృతిక నైపుణ్యాల్లో రాణించాలి**

**రవీంద్రభారతిలో ప్రజాప్రతినిధుల సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ**

**స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌లో విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన సీఎం రేవంత్**

హైదరాబాద్, మార్చి29 (క్విక్ టుడే న్యూస్): శాసనసభ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని నిర్వహించిన ప్రజాప్రతినిధుల సాంస్కృతిక వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. క్రీడలు, సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన ఈ వేడుకల్లో ముఖ్యమంత్రితో పాటు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇచ్చిన ప్రదర్శనలను తలకించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "నిరంతరం ప్రజా సమస్యలతో క్షణం తీరిక లేకుండా ఉండే ప్రజాప్రతినిధులు క్రీడలు, వారు ప్రదర్శించిన కళలు రాష్ట్రంలోని లక్షలాది విద్యార్థినీ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయి. చాలా మంది తమ విద్యార్థి దశలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నప్పటికీ, వృత్తి జీవితంలో స్థిరపడిన తర్వాత తమలోని కళను, నైపుణ్యాలను మరిచిపోతున్నారు. ఈ మధ్యకాలంలో నమోదవుతున్న కేసులను పరిశీలిస్తే విద్యార్థులు కొందరు వ్యసనాలకు బానిసలవుతున్నారు. విద్యార్థినీ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలన్న ఉద్దేశంతోనే

మిగతా 2లో

## అసెంబ్లీ సాక్షిగా

# అవినీతి దుమారం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బర్తరఫ్ చేయాలి**

**గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన**

**రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలపై సీఎం రేవంత్‌కు లేఖ**

**సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్**




హైదరాబాద్, మార్చి29 (క్విక్ టుడే న్యూస్): రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి

మిగతా 2లో



## సిట్టింగ్ జడ్జితో


# విచారణకు సిద్ధమా?

**సీఎం రేవంత్‌కు సవాల్ విసిరిన హరీశ్‌రావు**

**రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటిని కాపాడేందుకు సీఎం అబద్ధాలు**

హైదరాబాద్, మార్చి29 (క్విక్ టుడే న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? అని ప్రశ్నించారు. తన బావమరిది, తమ్ముడిపై సీఎం ఆరోపణలు చేశారన్న ఆయన సీఎం తమ్ముడు, బావమరిదిపై అవినీతి

మిగతా 2లో



## గోదావరి పుష్కరాలపై

# సమగ్ర ప్రణాళిక

**2027 జూన్ నాటికి పనులన్నీ పూర్తి చేయాలి**

**పుష్కరాల నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించాలి**

**ఇందుకోసం ఇంజనీర్లతో టెక్నికల్ కమిటీ వేయాలి**

**ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, మార్చి29 (క్విక్ టుడే న్యూస్): 2027 జూన్‌లో జరగబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో

# భూతల దాడులకు సిద్ధం

**పశ్చిమాసియాకు చేరుకున్న అమెరికా యుద్ధ నౌక యూఎస్ఎస్ ట్రిపోలీ**


**ఇరాన్ గడ్డపై దాడులు జరిపేందుకు ట్రంప్ సన్నాహాలు**

**ఆఖరి అస్త్రంగా లొంగదీసుకునేందుకు అగ్రరాజ్యం సిద్ధం**



టెహ్రాన్, మార్చి29: పశ్చిమాసియా యుద్ధం చివరి దశకు చేరుకుంది. నెల రోజులపాటు యుద్ధం సాగిస్తున్నా లొంగని ఇరాన్‌ను తుది దెబ్బతీయడానికి అగ్రరాజ్యం అమెరికా భూతల దాడులకు సిద్ధమవుతోంది. ఇరాన్ గడ్డపై భూతల దాడులు జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నది. 3,500 మంది మెరైన్‌లు, సైనికులతో అమెరికా యుద్ధ నౌక యూఎస్ఎస్ ట్రిపోలీ ఈ నెల 27న పశ్చిమాసియాకు చేరుకుంది. జపాన్‌లో విన్యాసాలు చేస్తున్న ట్రిపోలి యుద్ధనౌకను పశ్చిమాసియాకు తరలించారు. ఎన్ని దాడులు చేసినా ఇరాన్ లొంగే పరిస్థితి కన్పించకపోవడంతో ఆఖరి అస్త్రంగా భూతల దాడులు చేయడానికి అగ్రరాజ్యం సిద్ధమైంది. ఐదు రోజులు దాడులు ఆపేస్తున్నట్టు ప్రకటించిన ట్రంప్ తాజాగా ఇరాన్ ఇంధన మౌలిక వసతులు, విద్యుత్ కేంద్రాలపై దాడులను మరో 10 రోజుల వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కానీ, ట్రంప్ ప్రకటనలకు.. తీసుకునే నిర్ణయాలకు అసలు పొంతన ఉండదు. అందుకే ఇరాన్ కూడా ఆయన

మిగతా 2లో



## ఈ-3 అవాస్

# ధ్వంసం

**సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్‌బేస్‌పై ఇరాన్ దాడి**

టెహ్రాన్, మార్చి29: అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధ వాతావరణం మరింత తీవ్రస్థాయికి చేరింది. సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్‌బేస్‌పై బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసి అమెరికా సైనిక ఆస్తులను ధ్వంసం చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ దాడిలో అమెరికా వాయుసేనకు చెందిన అత్యంత కీలకమైన ఈ–3 అవాస్ నిఘా విమానం పూర్తిగా దెబ్బతిన్నట్లు ఇరాన్ వెల్లడించింది. ఇందుకు సంబంధించిన చిత్రాలను కూడా ఇరాన్ అధికారిక మీడియా ప్రెస్ టీవీ విడుదల చేసింది. మార్చి 27న జరిగిన

మిగతా 2లో

## చేజింగ్‌లో

# ముంబై రికార్డు విక్టరీ

**18 ఏళ్ల ఐపీఎల్ కెరీర్లో తమ అత్యధిక ఛేదన నమోదు**

**కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై 6వికెట్ల తేడాతో విజయం**

**రోహిత్, రికెల్టన్ అద్భుత ప్రదర్శన**

2



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

సోమవారం 30 మార్చి 2026

quicktodaynews.com



తరువాయి పేజీ..



# మైదానాల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు

గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్ పోటీలు నిర్వహించాం. చదువులో రాణిస్తేనే భవిష్యత్తు ఉంటుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మైదానాల్లో రాణించినా మంచి భవిష్యత్తు ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆ సంప్రదాయం కనుమరుగైంది. శాసనమండలి చైర్మన్, శాసనసభ స్పీకర్ విజ్ఞప్తి మేరకు ఈ కార్యక్రమాలను పునరుద్ధరించాం. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొనాలి" అని కోరారు. అద్భుతమైన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు క్రీడలు, సాంస్కృతిక శాఖలను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇచ్చిన వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మంత్రి వాకిటి శ్రీహరి, ప్రజాప్రతినిధులు కేఆర్ నాగరాజ్, జాటోత్ రామచంద్ర నాయక్, ఆది నారాయణ, శంకర్ నాయక్, వెద్మ బొజ్జు, తెల్లం వెంకట్రావు, రాందాస్ మాలోత్, మందల సామెల్ వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. వారిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌లో విజేతలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా ఫుట్‌బాల్ మ్యాచ్‌లో రాణించిన ముఖ్యమంత్రి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నారు.

# సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా?

ఆరోపణలు ఉన్నాయని గుర్తు చేశారు. తన బావమరిది, తమ్ముడిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమని ప్రకటించారు. సీఎం తమ్ముడు, బావమరిదిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమా? అని అడిగారు. హౌస్ కమిటీ కాదు, సీబీసీఐడీ కాదు, నేరుగా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దామని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ అన్నారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు తాను సిద్ధమని, సీఎం సిద్ధమా? అని సూటిగా ప్రశ్నించారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటిని కాపాడేందుకు వంద అబద్ధాలు ఆడి సీఎం రేవంత్ రెడ్డి దొరికిపోయారని పేర్కొన్నారు. ఏ పని కోసం తానెప్పుడూ పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఫోన్ చేయలేదని స్పష్టం చేశారు. పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని అందరికీ అర్థమైందని చెప్పారు. తప్పు జరిగిందని సీఎం, మైనింగ్ శాఖ మంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకున్నారని తెలిపారు. ప్రశ్నిస్తున్నందుకే హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై పగబట్టి సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నిస్తున్నందుకే కక్ష గట్టారని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఎథిక్స్ కమిటీ రిఫర్ చేయాల్సి వస్తే రేవంత్‌రెడ్డిని రిఫర్ చేయాలని ఘాటుగా విమర్శించారు. మంత్రి అవినీతిపై సీఐడీ విచారణ చేయగలదా? హరీశ్‌రావు అనుమానం వ్యక్తం చేశారు. సీఎం, పొంగులేటి మధ్య లావాదేవీలు ఉంటాయని, భూముల్లో చెరిసగం పంచుకుంటారని ఆరోపణలు చేశారు. సభాసంఘం వేస్తే అన్నీ బయటకు వస్తాయని భయపడుతున్నారని, కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో చేర్చి బేరం కుదిరితే తొలగిస్తున్నారని మండిపడ్డారు.<

# భూతల దాడులకు సిద్ధం

మాటలను నమ్మడం లేదు. దీంతో భూతల దాడులకు సిద్ధమవుతుందనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై దాడుల ప్రణాళికను మరో 10 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయినప్పటికీ, ఇరాన్ వ్యూహాత్మక చమురు కేంద్రమైన ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి అమెరికా భూతల దాడులకు సైన్యాన్ని పంపే ఆలోచనలో ఉన్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఇందుకు అమెరికా రక్షణ శాఖ కార్యాలయం పెంటగాన్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన పిజ్జా డెలివరీలే ఉదాహరణ. ఇటీవల వెనుజులాపై దాడికి ముందు రోజు రాత్రి కూడా ఇలాంటి పరిణామమే చోటుచేసుకుంది. భారీ సంఖ్యలో పిజ్జాలు డెలివరీ అయ్యాయి. చర్చలపై ఇరాన్ తనను ఒక వారం సమయం అడిగిందని డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. కానీ ''నేను మీకు 10 వారాల సమయం ఇస్తాను అని చెప్పాను'' అని ఆయన అన్నారు. హర్మూజ్ జలసంధి నుంచి 10 నౌకలను అనుమతించి ఇరాన్ బహుమతికి ప్రతిగా తాను ఈ ఉదారతను ప్రదర్శించానని ట్రంప్ పేర్కొన్నారు. కానీ, ఇరాన్ సమీపంలో వేలాది అదనపు సైనికులను సమీకరించుకునేందుకు సమయం కోసం ట్రంప్ వేసిన ఒక ఎత్తుగడ కూడా కావచ్చని కొంతమంది విశ్లేషకులు భావిస్తున్నారు. శాంతి చర్చల దిశగా ట్రంప్ ఆలోచిస్తున్నప్పటికీ.. మరిన్ని సైనిక ప్రత్యామ్నాయాలు కల్పిస్తూ పెంటగాన్ ఇప్పటికే పశ్చిమాసియాకు భారీగా సైనిక దళాలను పంపిందని, అదనంగా 10,000 మందిని భూతల దాడులకు పంపాలని కూడా చూస్తోందని వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదించింది.

# ఈ-3 అవాక్స్ ధ్వంసం

ఈ దాడిలో సుమారు 6 బాలిస్టిక్ క్షిపణులు, 29 డ్రోన్లను ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఇరాన్ విడుదల చేసిన చిత్రాల్లో ఈ-3 సెంట్రీ విమానం మధ్య భాగం కాలిపోయి, తల, తోక భాగాలు మాత్రమే మిగిలి ఉన్నట్లు కనిపిస్తోంది. గగనతలం నుంచి నిఘా, శత్రువుల కదలికలను పసిగట్టడంలో ఈ విమానం అమెరికాకు అత్యంత కీలకం. ప్రస్తుతం అమెరికా వద్ద ఇలాంటివి కేవలం 17 విమానాలు మాత్రమే ఉండగా, వాటిలో ఒకటి ధ్వంసం కావడం వ్యూహాత్మకంగా పెద్ద నష్టమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ దాడిలో కనీసం 10 మంది అమెరికా సైనికులు గాయపడ్డారని, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. కొన్ని నివేదికలు 15 మంది వరకు గాయపడినట్లు పేర్కొంటున్నాయి. ఈ దాడిలో పలు ఇంధన నింపే విమానాలు (కేసీ-135) కూడా దెబ్బతిన్నట్లు సమాచారం. అయితే, ఈ ఘటనపై అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఫిబ్రవరి 28 నుంచి అమెరికా-ఇజ్రాయెల్ కూటమి తమపై యుద్ధం ప్రారంభించిందని, తమ సుప్రీం లీడర్ ఖామెనీని హత్య చేసిందని ఇరాన్ ఆరోపిస్తోంది. దీనికి ప్రతీకారంగానే అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై దాడులు చేస్తున్నట్లు ఇరాన్ విప్లవ గార్డ్స్ ప్రకటించాయి.

## కన్నవారిని నిర్లక్ష్యం చేస్తే

# జీతంలో కోత

ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లు, 2026"ను ప్రవేశపెట్టగా, సభ్యులందరూ దీనికి మద్దతు తెలిపారు. ఈ కొత్త చట్టం ప్రకారం, తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని తేలిన ఉద్యోగుల స్థూల జీతం (గ్రాస్ శాలరీ) నుంచి 15 శాతం కోత విధిస్తారు. ఈ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రులకు చెల్లిస్తారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కల్పించడంలో ఈ బిల్లు ఒక చరిత్రాత్మక ముందడుగు అని అభివర్ణించారు. సమాజంలో మానవ సంబంధాలు, బంధుత్వాలు బలహీనపడి, కేవలం సంపాదన, భౌతిక సుఖాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "కన్నవారు కన్నీరు పెట్టే పరిస్థితి రావడం సమాజానికి మంచిది కాదు. తల్లిదండ్రులను గౌరవించని వారిలో భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చాం" అని సీఎం స్పష్టం చేశారు. 2007లో కేంద్రం చట్టం తెచ్చినా ఆశించిన ఫలితాలు రాలేదని, అందుకే ఈ బిల్లును ఒక సామాజిక బాధ్యతగా తీసుకొచ్చామని తెలిపారు. "ఏ ఒక్క తల్లి లేదా తండ్రి తమ చివరి రోజుల్లో నిరాశ్రయులు కాకూడదన్నదే మా ఉద్దేశం" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమాజంలో ఏ కుటుంబంలోనూ తల్లిదండ్రులు అనాథలుగా మిగిలిపోకూడదన్న బలమైన సంకల్పంతోనే ఈ రోజు శాసనసభలో ఒక కీలకమైన బిల్లును ప్రవేశపెట్టాం. వృద్ధాప్యంలో కన్నవారికి అండగా నిలవాలనే బాధ్యత, భావోద్వేగంతో ఆలోచించి "తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ, మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లు - 2026"ను సభ ముందుకు



తీసుకొచ్చాం. తల్లిదండ్రుల పట్ల భక్తి లేనివారిలో భయాన్ని కలిగించడమే ఈ చట్టం ఉద్దేశం. ఈ రోజుల్లో మనిషి బంధాలు, అనుబంధాలను మరిచిపోయి భౌతిక సుఖాల కోసం పాకులాడుతున్నాడు. చివరికి పేగుబంధాన్ని కూడా విస్మరిస్తున్నాడు. కన్నవారి కన్నీళ్లు ఈ సమాజానికి అస్సలు మంచిది కాదు. పిల్లలు, మహిళల రక్షణ కోసం మన దేశంలో ఎన్నో చట్టాలున్నాయి. కానీ వృద్ధుల సంరక్షణ విషయంలో ఉన్న చట్టాలు సరిపోవడం లేదు. బతికున్నప్పుడు గుక్కెడు మెతుకులు పెట్టని బిడ్డలు, వారు పోయాక ఆస్తుల కోసం కొట్లాడుకోవడం చూస్తుంటే చాలా బాధగా ఉంటుంది. పురాణాల్లో శ్రవణ కుమారుడు తల్లిదండ్రుల సేవకే జీవితాన్ని అంకితం చేశాడు. మనందరం ఆయన్ను ఆదర్శంగా తీసుకుంటే ఇలాంటి చట్టాల అవసరమే రాదు. కానీ నేటి పరిస్థితులు అలా లేవు. వేలకోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించిన రేమండ్స్ అధినేత విజయ్ పథ్ సింఘానియా తన ఆస్తినంతా కొడుక్కి రాసిచ్చి, చివరి రోజుల్లో సొంత ఇంటి నుంచి గెంటేయబడి అద్దె ఇంట్లో ఉండాల్సిన దుస్థితిని చూశాం. "పిల్లలకు సర్వస్వం ఇచ్చి నేను పెద్ద తప్పు చేశాను, నాకంటే దారుణమైన స్థితి ఏ తండ్రికీ రాకూడదు" అని ఆయన తన ఆత్మకథలో రాసుకున్న మాటలు మనసును కలిచివేస్తాయి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో ఒకరు కాకపోయినా మరొకరు పెద్దవాళ్లను చూసుకునేవారు. ఇప్పుడు ఆ పరిసితి లేదు. నాకు తెలిసిన ఒక ప్రజాప్రతినిధే తండ్రికి క్యాన్సర్ వస్తే చికిత్స చేయించకుండా నిర్లక్ష్యం చేశాడు. ఇలాంటి వారిని సమాజం బహిష్కరించాలి. అందుకే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులే కాదు, ప్రజాప్రతినిధులమైన మనల్ని కూడా ఈ చట్టం పరిధిలోకి చేర్చాం. ఈ చట్టంతో అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని నేను చెప్పడం లేదు. కానీ, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు ఒక భరోసా, ధైర్యం ఇవ్వాలన్నదే మా ప్రయత్నం. ఇది ఒక సామాజిక బాధ్యత. అందుకే ఈ బిల్లుకు పార్టీలకు అతీతంగా అందరూ ఏకగ్రీవంగా మద్దతివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గోదావరి పుష్కరాలపై సమగ్ర ప్రణాళిక

ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. పుష్కరాల కోసం బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని ఆలయాలు, పుష్కరఘాట్ల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం, ఉన్నతాధికారులతో శాసనసభ సమావేశ హాలులో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. 2027 జూన్ నాటికి పూర్తి చేయాల్సిన పనులపై సమావేశంలో చర్చించారు. అందుకోసం రూపొందించిన ప్రణాళికలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వాటిపై ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, పుష్కరాల నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించడానికి ఇంజనీర్లతో టెక్నికల్ కమిటీని నియమించాలని ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి వచ్చే 15 లేదా 20 రోజుల్లో నివేదికను సమర్పించాలని చెప్పారు. ఇంజనీర్ల కమిటీ నివేదికను అధికారుల కమిటీ పరిశీలించి, పూర్తి అంచనాలతో నివేదికను రూపొందించి మంత్రివర్గ ఉప సంఘానికి పంపించాలని, ఉప సంఘం ఆమోదించిన తర్వాత గోదావరి పుష్కరాల సమగ్ర ప్రణాళికపై మంత్రిమండలి తుదినిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పుష్కరాల కోసం శాశ్వత, తాత్కాలిక పనులను



ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం తలెత్తకుండా ప్రజా భవన్‌లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ప్రధాన దేవాలయాలు, పర్యాటక ప్రదేశాల్లో ఘాట్ల నిర్మాణం, విస్తరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలను సందర్శించే భక్తులు, పర్యాటకులకు ఇబ్బందులు రాకుండా ప్రాంతాల మధ్య కనెక్టివిటీ సరిగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం అభివృద్ధి, ఆలయ విస్తరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ఈ సందర్భంగా అధికారులు వివరించగా, ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, సీఎస్ కె. రామకృష్ణారావుతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ సాక్షిగా అవినీతి దుమారం

రేవంత్ రెడికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

# చేజింగ్‌లో ముంబై రికార్డు విక్టరీ

**18 ఏళ్ల ఐపీఎల్ కెరీర్లో తమ అత్యధిక ఛేదన నమోదు**

**కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై 6వికెట్ల తేడాతో విజయం**

**రోహిత్, రికెల్టన్ అద్భుత ప్రదర్శన**

**ముంబై, మార్చి29:**




సొంతగడ్డ ముంబై వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్.. ఐపీఎల్ 2026 సీజన్ లో అద్భుతం చేసింది. ఒకేరోజు రెండు ఘనతలను సాధించింది. 18 ఏళ్ల ఐపీఎల్ కెరీర్లో తమ అత్యధిక ఛేదనను నమోదు చేసింది. అలాగే 2012 తర్వాత సీజన్ తొలి మ్యాచ్ ను నెగ్గి సత్తా చాటింది. దీంతో 14 ఏళ్ల జింక్స్ ను బద్దలు కొట్టింది. ఇక సొంతగడ్డ ముంబై వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో మూడుసార్లు చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ పై 6 వికెట్లతో ముంబై విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కోల్ కతా నైట్ రైడర్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 220 పరుగులు చేసింది. కెప్టెన్ అజింక్య రహానే (40 బంతుల్లో 67, 3 ఫోర్లు, 5 సిక్సర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. లార్డ్ శార్దూల్ ఠాకూర్ మూడు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం ఛేజింగ్ ను 19.1 ఓవర్లలో 4 వికెట్లకు 224 పరుగులు చేసి విజయం సాధించింది. 221 పరుగుల ఛేజింగ్ తో బరిలోకి దిగిన ముంబైకి ఓపెనర్లు అద్భుత ఆరంభాన్నిచ్చారు. ముఖ్యంగా ఫిట్ గా మారిన మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ (38 బంతుల్లో 78, 6 ఫోర్లు, 6 సిక్సర్లు) చెలరేగిపోయాడు. ఆరంభంలో కాస్త టైం తీసుకున్న రోహిత్.. ఆ తర్వాత రెచ్చిపోయాడు. ఆరేసి చొప్పున ఫోర్లు, సిక్సర్లతో చెలరేగిపోయాడు. అతనికి రికెల్టన్ కూడా తోడవడంతో కేకేఆర్ బౌలర్లు అలా చూస్తుండి పోయారు. వికెట్ కీపర్ రికెల్టన్ (43 బంతుల్లో 81, 4 ఫోర్లు, 8 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో వైభవ్ అరోరా, సునీల్ నరైన్, కార్తిక్ త్యాగికి తలో వికెట్ దక్కింది.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 30 మార్చి 2026
quicktodaynews.com



# నీకింత.. నాకింత!

## మేడిపల్లిలో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జా




### విలువైన భూముములపై అక్రమార్కుల కన్ను
### ఫేక్ పట్టాలతో అక్రమ నిర్మాణాల జోరు
### నకిలీ పత్రాలతో కోర్టులో రిట్ పిటిషన్లు
### కౌంటర్ దాఖలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం
### అక్రమార్కులను సహకరిస్తున్న రెవెన్యూ అధికారులు
### పక్కా ప్లాన్ ప్రకారం కొల్లగొడుతున్న సర్కార్ స్థలాలు

**ఖరీదైన ప్రాంతంలో విలువైన ప్రభుత్వ భూములపై కబ్జాదారుల కన్నుపడింది. ఇంకేముంది పక్కా ప్లాన్ ప్రకారం ఇక్కడ పాగా వేసి సొమ్ము చేసుకుంటున్నారు. రూ.కోట్ల విలువైన భూములు నీకింత.. నాకింతా అంటూ కొల్లగొడుతూ సొమ్ముచేసుకుంటున్నారు. అక్రమార్కులకు అధికారుల అండదండలు తోడవ్వడంతో అడ్డుకునే నాథుడే లేకుండా పోయారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే..**



మేడిపల్లిలోని సర్వే నెంబర్ 103లో ఇల్లు నిర్మించక ముందే
H.No.3-108/1 తో హైకోర్టును మోసం చేసిన అక్రమ నిర్మాణం

**మేడిపల్లి, మార్చి29 (క్విక్ టుడే న్యూస్):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 103లో 43.33 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీనిలో కొంత భాగం గతంలో ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించారు. మరికొంత భూమిని 20 ఏళ్ల క్రితం నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం పట్టాలను ప్రభుత్వం ఇచ్చింది. ఇక దీనిని అదనుగా భావించి ఆ తర్వాత అక్రమార్కులు ఫేక్ పట్టాలను సృష్టిస్తూ పుట్టగొడుగుల్లా ఇళ్లను నిర్మిస్తున్నారు. వాస్తవానికి మళ్లీ ప్రభుత్వం ఏనాడు పట్టాలు ఇవ్వనేలేదు. కానీ ఇక్కడ ఇళ్ల నిర్మాణాలు చేపట్టే కబ్జాదారులు మాత్రం నిత్యం కొత్త కొత్త ఫేక్ పట్టాలు తీసుకొస్తూ ప్రభుత్వమే తమను ఇళ్లు కట్టుకోమన్నదని అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇక రెవెన్యూ అధికారుల అండదండలు కూడా అక్రమార్కులకు అందడంతో రెచ్చిపోతున్నారు. ఫేక్ పట్టాలు, నకిలీ పత్రాలతో కోర్టులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారు. తప్పుడు మార్గంలో రిట్ పిటిషన్లు వేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇళ్లు లేకున్నా ఇంటినెంబర్‌తో కొందరు, ఇళ్లు లేకపోయిన రెగ్యులరైజ్ ఉందని మరొకరూ కబ్జాలు చేస్తున్నారు. అధికారులు మాత్రం



మేడిపల్లిలోని సర్వే నెంబర్ 103లో అక్రమ నిర్మాణం

చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన హైడ్రా ఆశయం కూడా నీరుగారిపోతోంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. అధికారులు, అక్రమార్కులు కుమ్మక్కు కావడంతో ఈ సర్వే నెంబర్‌లోని సర్కారు భూమి నేడు 3 ఎకరాలకు మించి లేకుండా పోయింది. ఆక్రమణలపై ప్రశ్నించే నాథుడే లేకపోవడంతో భవిష్యత్ తరాలకు భూములు లేకుండా పోయే ప్రమాదం ఉందని పలువురు విమర్శిస్తున్నారు. ఇక్కడి స్థలాల్లో ఇల్లు కట్టకున్నా ఇంటినెంబర్లు తెచ్చుకోవడం, రెగ్యులరైజ్ చేసుకోవడం వంటి సంఘటనలు కూడా ఉన్నాయంటే అక్రమార్కులు, అధికారులు ఎంతకు తెగించారో అర్థమవుతోంది. అంతే కాకుండా కూల్చివేతలకు వచ్చినప్పుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని అధికారులను బెదిరిస్తున్నారంటే వ్యవస్థలో ఏం జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు. అధికారులు, అక్రమార్కులు ఒక్కటై సర్కారు జాగాల్లో పాగాలు వేస్తున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.

### అంగడి సరుకులా అమ్మకాలు..?

మేడిపల్లిలోనే సర్వే నెంబర్ 103 ప్రభుత్వ భూమి అంగడి సరుకులా మారింది. కాపాడాల్సిన రెవెన్యూ అధికారులే అక్రమార్కులకు సహకరిస్తున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమార్కుల నుంచి ఒక్కో ఇంటి స్థలానికి భారీ మొత్తంలో వసూలు చేస్తున్నట్లు వినిపిస్తోంది. తొలుత ఇక్కడ చేపట్టే నిర్మాణాలను కూల్చివేయడం, తర్వాత అక్రమార్కుల నుంచి అమ్యామ్యాలు అందుకోవడం పరిపాటిగా జరిగిపోతోంది. అంతేకాకుండా అక్రమార్కులకు అధికారులే ఉచిత సలహాలు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎందుకంటే కూల్చిన చోటే మళ్లీ ఇళ్లు నిలబడుతున్నాయంటే ఇది నిజమేనని రుజువవుతోంది. అధికారులే అక్రమార్కులకు నకిలీ పట్టాలతో హైకోర్టులో రిట్ పిటిషన్లు వేయమని ఉచిత సలహాలు ఇచ్చి ఉన్నతాధికారులను మభ్య పెడుతున్నట్లు సమాచారం. నెలలు గడుస్తున్నా రిట్ పిటిషన్లపై కౌంటర్లు వేయకపోవడమే పలు అనుమానాలకు తావిస్తోంది.



అధికారులు కూల్చిన చోటే మళ్లీ అక్రమ నిర్మాణం

### హైడ్రా ఆశయానికి గండి

ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు వంటి స్థలాలను భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను తీసుకొచ్చారు. ఇందుకోసం ఎంతో పకడ్బందీగా చర్యలు తీసుకుంటూ ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. అయినా అక్రమార్కులు దీనిని పక్కదోవ పట్టిస్తున్నారు. అక్రమ పద్ధతుల్లో భూములను కబ్జా చేయడం, అధికారులు వీరికి సహకరించడం వంటి పరిణామాల నేపథ్యంలో హైడ్రా ఆశయానికి గండి పడుతోంది. స్థానిక అధికారుల నిర్లక్ష్యం, సహకారం వల్ల ఇక్కడ తప్పుడు పత్రాలతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టడమే కాకుండా, కూల్చివేతలకు వెళ్లిన హైడ్రా అధికారులపై దుమ్మెత్తిపోయడం మనం ఇటీవల చాలా చోట్ల చూస్తూనే ఉన్నాం. అధికారులు ప్రారంభంలోనే అక్రమార్కులకు సహకరించకుండా గట్టిగా చర్యలు తీసుకుంటే ఎటువంటి సమస్య ఉండదని పలువురు తెలియజేస్తున్నారు. అప్పుడే హైడ్రా ఆశయం నెరవేరుతుందని పేర్కొంటున్నారు.

### తహసీల్దార్ ఆఫీస్ బినామీ ఉద్యోగికి మూడు ఇండ్లు..!

మేడిపల్లి మండలంలోని తహసీల్దార్ ఆఫీస్‌లో పనిచేసే ఓ బినామీ ఉద్యోగికి మూడు ఇండ్లు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే డబుల్ బెడ్రూం ఇల్లుతో పాటు భగత్‌సింగ్‌నగర్‌లోని సర్వే నెంబర్ 48లో ఒక ఇల్లు ఉండగా ఇప్పుడు సర్వే నెంబర్ 103లో కూడా మరో ఇంటిని ఫేక్ పట్టాలతో నిర్మించుకున్నట్లు సమాచారం. అయితే ఆయన ప్రభుత్వ కార్యాలయాల్లో బినామీగా వ్యవహరిస్తూ అధికారులకు, అక్రమార్కులకూ మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇక్కడ అక్రమ నిర్మాణాలు పుట్టగొడ ుగుల్లా వెలుస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### త్వరలోనే కౌంటర్లు దాఖలు చేస్తాం



మేడిపల్లిలోని సర్వే నెంబర్ 103లో ఉన్న ప్రభుత్వ భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను ఎప్పటికప్పుడూ కూల్చి వేస్తున్నాం. అయినా కొంతమంది ఇళ్ల నిర్మాణాలు చేపట్టి హైకోర్టు రిట్ పిటిషన్లు వేశారు. వాటిపై త్వరలోనే కౌంటర్లు దాఖలు చేస్తాం. అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం..

**–కృష్ణ చైతన్య, –మేడిపల్లి తహసీల్దార్**




ఫేక్ రిట్ పిటిషన్ నెంబర్

### ఫేక్ పట్టాలతో .. కోర్టులనే మోసం

మేడిపల్లిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 103లో అక్రమార్కులు ఫేక్ పట్టాలు సృష్టిస్తూ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. వాస్తవానికి 20 ఏళ్ల క్రితం ప్రభుత్వం నిరు పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ పట్టాలిచ్చింది. ఆ తర్వాత మళ్లీ ఏనాడు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందే లేదు. కానీ అక్రమార్కులు మాత్రం నిరంతరం ఫేక్ పట్టాలతో ఇక్కడ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇంకా అక్రమార్కులకు సహకరించడంతో వారు నకిలీ పత్రాలతో హైకోర్టు నుంచి రిట్ పిటిషన్లు వేయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.
WP 32556/2025,
WP 37236/2025,
WPSR 34442/2025,
CC No 1271/2025 నెంబర్లతో రిట్ పిటిషన్లకు నెలలు గడిచినా రెవెన్యూ అధికారులు కౌంటర్లు వేయకపోవడం వెనుక మతలబు ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇళ్లు లేకపోయినా ఇంటి నెంబర్‌తో ఒకరు, ఇళ్లు లేకపోయినా రెగ్యులరైజ్ చేయించుకున్నట్లు మరొకరు రిట్ పిటిషన్ వేసినా అధికారులు మౌనం వహించడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



ఇల్లు నిర్మించక ముందే
రెగ్యులరైజ్ పేరుతో హైకోర్టును మోసం చేసిన అక్రమ నిర్మాణం

## సంపాదకీయం

# ముంచుకొస్తున్న మావోయిస్టు డెడ్‌లైన్

మార్చి నెలాఖరుకు దేశంలో మావోయిస్టుల ఉనికి లేకుండా చేస్తామని ప్రకటించిన కేంద్రం అందుకు అనుగుణంగా ఛత్తీస్ గఢ్ సహా పలు రాష్ట్రాలలో ఆపరేషన్ కగార్ నిర్వహిస్తుండడం తెలిసిందే. వేల సంఖ్యలో భద్రతా బలగాలు నక్సలైట్ల కోసం కూంబింగ్ నిర్వహిస్తుండడం విదితమే. క్రమంలోనే ఛత్తీస్ ఘఢ్ సహా పలుచోట్ల ఓవైపు ఎన్ కౌంటర్లు, మరోవైపు భారీగా లొంగుబాట్లు జరుగుతున్నాయి. అయితే మావోయిస్టులు మాత్రం కేంద్రంతో అమీతుమీకి సిద్ధమవుతున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఇప్పటి వరకు నక్సలైట్లు తమ ఆయుధాలతో లొంగిపోతారని భావించిన కేంద్రానికి తాజాగా వెలుగు చూస్తున్న సమాచారం కొంత ఇబ్బంది కరంగా వుందని తెలిసింది. ఆపరేషన్ కగార్ కారణంగా చెల్లా చెదురైన పార్టీ క్యాడర్ను మళ్లీ ఎలాగైనా ఒకచోటికి చేర్చేందుకు మావోయిస్టు నిర్ణయించింది. పార్టీ అగ్ర నాయకత్వం నిర్ణయించినట్లు తె దీనికి సంబంధించి కేంద్రానికి సమాచారం అందినట్లు తెలిసింది. మార్చి 31వ తేదీ సమీపిస్తుండడంతో నక్సలైట్లను ఏరి వేసేందుకు భద్రతా బలగాలు ముందుకు కదలు తుండడంతో మావోయిస్టులు దీనికి విరుగుడుగా తమ క్యాడర్లో చాలా మందిని మైదాన ప్రాంతాలకు వెళ్లి అక్కడ తమ కు తెలిసిన వారి ఇళ్లలో, నమ్మకస్తులైన వారి ఇళ్లలో కొంతకాలం వుండాలని, వివరాలు ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడాలని పురమాయిం చినట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో అడవులను వదిలి బయటకు కావడం కష్టమే అయినా ఈ విషయంలో ఎలాగైనా రావాల్సిందేనని, పార్టీ బతకాలం టే ఈ సమయంలో కచ్చితంగా ధైర్యం చేయాలని అగ్ర నాయకత్వం పేర్కొనట్లు తెలిసింది. మావోయిస్టు పార్టీ అగ్ర నాయకత్వం ఆదేశాల దరిమిలా ఛత్తీస్ ఘడ్లోని నక్సల్స్ కోట అబూజ్మడ్ నుంచి వందల సంఖ్యలో మావోయిస్టులు ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. ఇందులో కొందరు ఆయుధాలతో వెళ్లగా మరికొందరు తమ ఆయు ధాలను అబూజ్ మడ్లోనే సురక్షిత స్థావరాలలో దాచివుంచారని సమాచారం. ఆ బూజ్మడ్ను వీడిన నక్సలైట్లు మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాలకు వలస వెళ్లినట్లుగా నిఘా వర్గాలు అనుమాని స్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలలో నక్సల్స్ సాను భూతిపరుల ఇళ్లలో సోదాలు చేయాలని ఆదేశాలు అం దాయి. ఇటీవల తెలంగాణకు వచ్చి దొరికి పోయిన పలువురు నక్సలైట్లు కూడా ఇదే కోవకు చెందిన వారుగా ప్రచారం జరుగుతోంది. దేశంలో కొన్ని దశాబ్దాలుగా అంతర్గత భద్రతకు సవాలుగా మారిన సమస్య మావోయిజమని కేంద్రం భావించింది. ఈ ఉద్యమాన్ని వేళ్లతో సహా పెకిలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' చివరి దశకు చేరుకుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించిన డెడ్‌లైన్ దగ్గరపడింది. 2026 మార్చి 31 నాటికి భారతదేశాన్ని 'నక్సల్స్ రహిత' దేశంగా మార్చుతామని ఆయన సవాల్ విసిరారు. దీని కోసమే ఆపరేషన్ కగార్ చేపట్టారు. ఈ గడువు ముగియడానికి మరో వారం రోజులే సమయం ఉండటంతో, బస్తర్ అడవుల్లో భద్రతా దళాలు విరుచుకుపడుతున్నాయి. ఒకప్పుడు 126 జిల్లాలకు పైగా విస్తరించిన నక్సల్స్ ప్రభావం, ఇప్పుడు కేవలం 3–4 జిల్లాలకే పరిమితమైంది. వారి సంఖ్య కూడా పదులు, వందలకే పరిమితమైంది. గత రెండేళ్లుగా ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లోని అబూజ్‌మాడ్ లాంటి కంచుకోటల్లో భద్రతా దళాలు జరిపిన మెరుపు దాడుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లింది. ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ లెక్కల ప్రకారం 2024 నుంచి ఇప్పటి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లలో హతమైన మావోయిస్టుల సంఖ్య 530 దాటింది. అంతేకాదు 2,004 మంది మావోలు అరెస్ట్ అయ్యారు. 2,700 మందికి పైగా లొంగిపోయారు. 2026 మార్చి నాటికి మావోయిస్ట్ పార్టీ తన ఉనికిని దాదాపుగా కోల్పోయింది. దేశవ్యాప్తంగా సాయుధ కేడర్ సంఖ్య గణనీయంగా పడిపోయింది. భద్రతా సంస్థల తాజా అంచనాల ప్రకారం, దేశం మొత్తం మీద ఇప్పుడు 350 కంటే తక్కువే మావోయిస్ట్ కేడర్ మిగిలి ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధాన కేంద్రమైన బస్తర్, అబుజ్‌మడ్ ప్రాంతాల్లో కేవలం 100 నుండి 150 మంది సాయుధ సభ్యులు మాత్రమే ఉన్నారని బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పి. ఇటీవల పేర్కొన్నారు. ఒడిశా ముఖ్యమంత్రి, డీజీపీ మార్చి 2026లో వెల్లడించిన ప్రకారం, రాష్ట్రంలో ఇప్పుడు కేవలం 13 నుండి 15 మంది మావోయిస్టులు మాత్రమే యాక్టీవ్‌గా ఉన్నారు. తెలంగాణలో సుమారు 17 మంది, మహారాష్ట్రలోని గడ్చిరోలిలో 10 మంది కంటే తక్కువ కేడర్ ఉన్నట్లు ఆయా రాష్ట్రాల పోలీసులు చెబుతున్నారు. ఒకప్పుడు 40–45 మంది సభ్యులున్న కేంద్ర కమిటీ, ప్రస్తుతం 5 నుండి 6 మందికి పడిపోయింది. 2025లో నంబాల కేశవరావు (బసవరాజు) మరణం తర్వాత, తిపిరితి తిరుపతి (దేబూజీ) కొత్త జనరల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టినప్పటికీ, ఆయన కూడా ఫిబ్రవరి 2026లో పోలీసులకు లొంగిపోయారు. ప్రస్తుతం పొలిట్‌బ్యూరోలో మిసిర్ బెస్రా వంటి ఒకరిద్దరు సీనియర్ నేతలు మాత్రమే అడవుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు 180 జిల్లాలకు పైగా విస్తరించిన నక్సల్స్ ప్రభావం, ఇప్పుడు కేవలం 3–4 జిల్లాలకే పరిమితమైంది. మార్చి 31 గడువులోగా మిగిలిన వారందరినీ లొంగిపోవాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిస్తోంది. 'ఎర్రకోట'గా పిలువబడే అబూజ్‌మాడ్ అడవుల్లో సైతం ఇప్పుడు పోలీసు క్యాంపులు వెలియడం, రోడ్ల నిర్మాణం వేగవంతం కావడంతో మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

# ఫిట్ గా ఉందాం.. యువ శక్తిని చాటుదాం

**యువభారత్ రన్ లో రాష్ట్ర గవర్నర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపు**

**రన్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీలు, ఎమ్మెల్యేలు**

**రన్ లో పాల్గొనేందుకు వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు, యువత, ప్రజలు**

**ఫిట్నెస్ రన్ కు శ్రీకారం చుట్టిన మల్క కొమరయ్య, మల్క యశస్వి లను ప్రత్యేకంగా అభినందనలు**




**హైదరాబాద్, మార్చి29 (క్విక్ టుడే న్యూస్):**
జూంబా డ్యాన్సులు, చిన్నారుల కేరింతలు, యువత పరుగులతో హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా ఉర్రూతలూగింది. ప్రధాని నరేంద్ర మోదీ ఫిట్ ఇండియా స్ఫూర్తితో ఆదివారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్ ఛైర్మన్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య , సీఈవో యశస్వి ఆధ్వర్యంలో నిర్వహించిన యువ భారత్ రన్ 2026 రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, మాజీ రాష్ట్రపతి వెంకయనాయుడు లాంఛనంగా జెండా ఊపి రన్ ను ప్రారంభించగా... 500 మీటర్లు, 2 కే, 5కే ఇలా మూడు విభాగాల పరుగుల్లో చిన్నారులు యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. ఫిట్ ఇండియా ఉద్యమం హైదరాబాద్ తెలంగాణ నుంచే ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. దేశానికి బలం బలగం యువతే అన్న ఆయన.. భావి భారతం బాగుండాలంటే యువత ఫిట్ గా ఉండాలని పిలుపునిచ్చారు. 2047 వికసిత్ భారత్ సంకల్పంతో ప్రధాని మోదీ ముందుకు వెళ్తున్న తరుణంలో దేశ యువతరం తమ ఫిట్ నెస్ తో దేశ భవితకు స్ట్రెంత్ కావాలని పిలుపునిచ్చారు.

### పిజ్జా బర్గర్లు వద్దు... ఫిట్ నెస్సే ముద్దు : వెంకయ్య నాయుడు

దేశంలో సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు తెలియాలంటే.. దేశ యువతం ఆరోగ్యంపై దృష్టి సారించి ఆలోచనలకు మెరుగు పెట్టాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ఖేలో ఇండియా, ఫిట్ ఇండియాలో భాగంగా యువ భారత్ పేరుతో ఈ రన్ నిర్వహించడం సంతోషకరమన్న ఆయన.. ఫిట్నెస్ రన్ కు శ్రీకారం చుట్టిన మల్క కొమరయ్య, మల్క యశస్వి లను ప్రత్యేకంగా అభినందించారు. ఇతర దేశాలకు మనం ఆదర్శంగా ఉండాలంటే మన ఆచార సంప్రదాయాలను భావితరాలకు నేర్పించాల్సింది ఈ యువతే. అందుకే పిజ్జా బర్గర్లు బంద్ చేసి పోషకాలు ఉండే బియ్యం, రాగులు, సజ్జలు జొన్నలు ఎక్కువగా తినాలని పిలుపునిచ్చారు. మనం శాంతి కాముకులమే గానీ.. మన జోలికొస్తే ఆపరేషన్ సింధూర్ లాంటి ఘటనలతో చెలరేగుతామని ఇప్పటికే తెలియజెప్పామన్నారు. అందుకే యువత ఫిట్ గా ఉండాలని, నవ భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఆరోగ్యంతోనే.. ఫిట్ ఇండియా : కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

యువత ఆరోగ్యంతోనే ఫిట్ ఇండియా సాధ్యమన్నారు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి. "యువ భారత్ రన్లో పాల్గొనేందుకు వచ్చిన యువశక్తికి నేను హృదయపూర్వక శుభాకాంక్షలుతెలిపారు. మన తెలంగాణ రాష్ట్ర రాజధాని నెక్లెస్ రోడ్డులో ఆరోగ్యం కోసం, ఐక్యత కోసం, వికసిత్ భారత్ కోసం, వికసిత్ తెలంగాణ కోసం ఒక ఉద్యమంలా రన్ లో పాల్గొంటున్న మీకు అందరికీ శుభాకాంక్షలు. వచ్చే 25 ఏండ్లలో మన దేశాన్ని వికసిత్ భారత్ గా ఎదగాలని కోరుకుంటున్నామో.. దానికి పెద్ద శక్తి యువత. ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిన యశస్వికి, ఎమ్మెల్సీ కొమరయ్యకు హృదయపూర్వక శుభాకాంక్షలు"అని తెలిపారు.

### మన దేశానికి సంపద యువత: మంత్రి శ్రీధర్ బాబు

కేంద్రంలో వికసిత్ భారత్, ఇక్కడ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యంతో మనం ముందుకు వెళ్తున్న క్రమంలో యువత ఆరోగ్యంగా ఉండటం ఎంతో అవసరం. "నేను యశస్వితో మాట్లాడాను. 19 వేల మంది మాత్రమే ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారట. కానీ ఇక్కడికి రిజిస్ట్రేషన్ చేసుకున్నవారితోపాటు మరో 10 వేల మంది స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఈ సంఖ్యను చూస్తే ఆరోగ్యం కోసం ముందుకు వస్తున్న యువత స్ఫూర్తి కనిపిస్తున్నది. ఎంత అడ్వాన్స్ డ్ టెక్నాలజీ వచ్చినా.. అంతిమంగా యువత ఫిట్ నెస్ ఎంతో ముఖ్యం"అని శ్రీధర్ బాబు తెలిపారు.

### థ్యాంక్యూ హైదరాబాద్ - మల్క కొమరయ్య

యువత ఫిట్‌గా ఉండాలన్న సత్ సంకల్పంలో ఫిట్ ఇండియా పేరుతో నిర్వహించిన యువభారత్ రన్ ఇంత సక్సెస్ కావడం సంతోషకరమని రన్ నిర్వాహకులు ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ , పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. పెడదారిన పడకుండా ఆరోగ్యంపై దృష్టి సారించాలన్న ఆలోచన యువతలో వచ్చినప్పుడే ఈ దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. తమ పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో రన్ లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

### పేరుపేరునా ధన్యవాదాలు మల్క యశస్వి

వేలాది మంది విద్యార్థులు, యువత తరలివచ్చి యువ భారత్ రన్ ను ఇంత గ్రాండ్ సక్సెస్ చేయడం చాలా ఆనందంగా ఉందని ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ , పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సీఈవో మల్క యశస్వి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఫిట్ నెస్ ప్రోగ్రామ్ ఇవాళ మొదలైంది.. కాదు.. ఇవాళ్టితో ఆగేది కాదు.. ఇది నిరంతర ప్రక్రియ. ఇందులో ఈరోజు మనమంతా పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. అందుకే ఫిట్ ఇండియా .. ఫ్యూచర్ ఇండియా.. మా పిలుపుతో తరలి వచ్చి రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు" తెలిపారు.

### సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా శర్వానంద్

యవ భారత్ రన్ లో హీరో శర్వానంద్ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలిచారు. రన్ లో పాల్గొన్న ఆయన తన లేటెస్ట్ మూవీ బైకర్ ట్రైలర్ ను లాంచ్ చేసి యువతలో మరింత జోష్ నింపారు. మరోవైపు యువ భారత్ రన్ లో భాగంగా డీజే పాటలు, జుంబా డ్యాన్సులు, యువత కేరింతలు, పరుగులతో హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా పరిసరాలు మార్మోగిపోయాయి. ప్రత్యేక పాటలపై చేసిన వ్యాయామ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్‌బాబు, పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు, బీజేపీ ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాఠశాల






# ముర్షిదాబాద్ ఘర్షణలపై మమత ఫైర్



ముర్షిదాబాద్‌లోని రఘునాథ్‌గంజ్‌లో శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా చోటుచేసుకున్న ఘర్షణలను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఖండించారు. "బెంగాల్‌ను నాశనం చేయాలని చూస్తే, దేశంలో బీజేపీ అధికారాన్ని కోల్పోవడం ఖాయం" అని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో అశాంతిని సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆమె ఆరోపించారు. శనివారం రాణిగంజ్‌లో నిర్వహించిన భారీ ఎన్నికల సభలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పాల్గొని బీజేపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బెంగాల్‌లో బీజేపీ పొరపాటున అధికారంలోకి వస్తే 'బుల్డోజర్ల పాలన' మొదలవుతుందని మమత ప్రజలను హెచ్చరించారు. "యూపీ తరహాలో ఇక్కడ కూడా బుల్డోజర్లను ప్రయోగించి ప్రజలను ఇళ్ల నుంచి బయటకు గెంటేస్తారు. అటువంటి సంస్కృతి బెంగాల్‌కు వద్దు" అని ఆమె పిలుపునిచ్చారు. ఎన్నికల్లో గెలుపు కోసం దర్యాప్తు సంస్థలను వాడుకుని, బీజేపీ నాయకులు అన్ని హద్దులను దాటుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. బీజేపీ చెప్పినట్టే ఎన్నికల కమిషన్ నడుస్తోందని, ఎన్నికలకు ముందు బెంగాల్‌లో హడావిడిగా 'ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (సర్)' ప్రక్రియ చేపట్టిందని ఆమె ఆరోపించారు.బెంగాలీ ఓటర్లను తొలగించడానికి ఈసీని బీజేపీ పావులా వాడుకుంటోందని టీఎంసీ అధినేత్రి దుయ్యబట్టారు. మొత్తం 294 స్థానాలున్న బెంగాల్ వచ్చే నెల 23, 29 తేదీల్లో రెండు విడతల్లో ఎన్నికల పోలింగ్ నిర్వహించి, మే 4న ఫలితాలను వెల్లడిస్తారు.

# నేడు 'సొంతింటి' సంతోషం

**మలివిడతగా 2.5 లక్షల గృహ ప్రవేశాలు**

**తిరుపతిలో పీ4 వార్షికోత్సవంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు**

**తిరుపతి మార్చి29 (క్విక్ టుడే న్యూస్):**
ప్రతీ ఒక్కరికీ సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తోన్న ప్రజాప్రభుత్వం మరోసారి సామూహిక గృహప్రవేశాల ద్వారా పేదలకు ఇళ్ల పంపిణీ చేపట్టనుంది. రెండో విడత ఇళ్ల పంపిణీలో భాగంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 2.5 లక్షల గృహ ప్రవేశాలను ఘనంగా నిర్వహించనుంది. తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట నియోజకవర్గంలో సోమవారం జరిగే సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయిస్తారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ 21 నెలలో రెండోసారి ప్రభుత్వం ఇళ్ల పంపిణీ చేస్తోంది. గతేడాది నవంబర్‌లో రాయచోటి నుంచి 3 లక్షల ఇళ్లను రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు అప్పగించింది. రెండో విడతలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గం, నాయుడపేట మండలం, పుదూరు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్ష టిడ్కో ఇళ్లతో పాటు మరో 1.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు ముఖ్యమంత్రి పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమం అనంతరం పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమం మొదలుపెట్టి ఏడాదవుతున్న సందర్భంగా తిరుపతిలో నిర్వహించే వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

